తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 12 జూలై 2026
పేజీలు : 8
Follow :

# భూ రీ-సర్వేతో 95 శాతం భూ సమస్యలకు పరిష్కారం

## మంత్రి పొంగులేటి

### భూ రీ-సర్వే, ఇందిరమ్మ ఇండ్లు, సాదా బైనామా దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి




**ఖమ్మం కార్పొరేషన్, జూలై 11( జనంసాక్షి)**
భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి, శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణ లకు గల కారణాలను గుర్తించి పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు.
రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది,పరికరాలు, మౌళిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు.ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.
రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు.
పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, మిగతా 9లో

## నేడు యాదాద్రి జిల్లాలో శంకుస్థాపనలలో పాల్గొననున్న రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 11 (జనంసాక్షి)**
నేడు యాదాద్రి జిల్లాలోని పలు శంకుస్థాపనలలో రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొననున్నారు. ఉదయం 11 గంటలకు రామన్నపేటలో ప్యాకేజీ-1 కింద రోడ్ల విస్తరణ మరియు బలోపేతం పనులకు శంకుస్థాపన చేస్తారు. అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటలకు రామన్నపేట నుండి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు వంగపల్లిలో ప్యాకేజీ-2 కింద రోడ్ల విస్తరణ మరియు నిర్వహణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## ఖరీఫ్ పంటల ప్రణాళికలో రైతులు అప్రమత్తంగా ఉండాలి




వార్తా లోపలి పేజీలో




## అట్రాసిటీ చట్టం.. రక్షణ కోసమా?

# స్వార్థ రాజకీయాల కోసమా?

### మర్రిగూడలో దుర్వినియోగ ఆరోపణలు ?

### ప్రతి వివాదానికీ అట్రాసిటీ కేసులేనా?

**మర్రిగూడ, జూలై 11 (జనంసాక్షి)**
సామాజికంగా అణగారిన వర్గాలపై జరిగే దౌర్జన్యాలను అరికట్టేందుకు రూపొందించిన ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం (అట్రాసిటీ చట్టం) అత్యంత కీలకమైన చట్టంగా గుర్తింపు పొందింది. నిజమైన బాధితులకు తక్షణ న్యాయం అందించడమే మిగతా 9లో

## కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఆరోగ్యశాఖ అధికారి

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 11 (జనంసాక్షి)**
ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మరియు ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నేపథ్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు శనివారం ఖమ్మం పట్టణంలోని కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, జనాభా నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యం, సమతుల్య కుటుంబ వ్యవస్థ, బాలికల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అర్హులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండాజోల్ మాత్రలు తీసుకోవాలని, దీనివల్ల నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదలలో ఆటంకాలు వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు.వర్షాకాలం ప్రారంభమైనందున



దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి నిల్వ పాత్రలను తరచూ శుభ్రపరచాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, కూలర్లలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్వీయ వైద్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంట పాత్రల శుభ్రత, ఆహార నిల్వ విధానాలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, మిగతా 2లో

# కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఆరోగ్యశాఖ అధికారి

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు

పోషకాహారం అందించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా హెచ్‌పీవీ టీకా యొక్క ప్రాముఖ్యతను వివరించిన డాక్టర్ డి. రామారావు, అర్హులైన బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా తీసుకోవాలని, ఈ టీకా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తమ కుమార్తెలకు టీకా వేయించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను సబ్బుతో తరచుగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, పి హెచ్ సి ఎం వి పాలెం నుంచి మరియు హెచ్ఈఓ బద్రు ఆశాలు పాల్గొన్నారు.



### 13న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**చింతపల్లి, జూలై 11 (జనంసాక్షి)**

చింతపల్లి మండల వ్యాప్తంగా ఈ నెల 13న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20న మాప్–అప్ దేను కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా. శ్రీదేవి కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకునేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సమాజ మార్పుకు దోహదపడిన అరుణోదయ నాగన్న పాట

### ఏఐకెఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు

**సూర్యాపేట (జనంసాక్షి):**

అరుణోదయ నాగన్న పాట సమాజ మార్పుకు దోహదపడిందని ఏఐకెఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు అన్నారు.ప్రజా గాయకుడు,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరుణోదయ నాగన్న సంతాప సభను శనివారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వి.కోటేశ్వరరావు మాట్లాడుతూ నాగన్న ప్రజా గాయకుడిగా గత 50 ఏళ్లుగా తన గానంతో ప్రజలను చైతన్యపరిచారని అన్నారు.రెండే తరగతులను చదివిన నాగన్న చిన్ననాటి నుండే పాటంటే ఎంతో ఇష్టంగా యక్షగానాలు,జానపదాలు శ్రద్ధగా వినేవాడన్నారు.నాగన్న ఏనాడు కూడా తన పేరు కోసమో,కీర్తి కోసం పాట పాడలేదని పేర్కొన్నారు.నాగన్న తన గొంతు ద్వారా తెలుగు నేలపైనే కాకుండా వివిధ రాష్ట్రాల్లో కళా రంగ ప్రదర్శనలు చేశారని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో కూడా కళా ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. నాగన్న లేని లోటును పూడ్చలేనిదని ఆయన ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి, ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, న్యాయవాది ఎల్. భద్రయ్య, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఎర్ర ఉమేష్, అరుణోదయ డివిజన్ కార్యదర్శి బొల్లె వెంకన్న, కళాకారుడు వెంకట్ యాదవ్, గండు నగేష్, సామ నర్సిరెడ్డి, కొమ్ము స్వర్ణ, పోలేబోయిన కిరణ్,దేశోజు మధు, అలుగుబెల్లి వెంకటరెడ్డి, పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, నల్గొండ నాగయ్య, రవి,కంచర్ల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



### ఆశీర్వాద సభ జనప్రభంజనాన్ని చూసి మతి భ్రమించి మాట్లాడుతున్న కమల్ రాజు




**మధిర, జూలై 11 (జనంసాక్షి):**

చింతకాని మండలం మత్కేపల్లి గ్రామంలో జరిగిన రైతు ఆశీర్వాద సభకు తరలివచ్చిన వేలాది మంది రైతులు, ప్రజల జనసంద్రాన్ని చూసి బీఆర్ఎస్ నాయకులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, ప్రజల ఆదరణను జీర్ణించుకోలేక మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కపై చిల్లర విమర్శలు చేయడం ఆయన రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు విమర్శించారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూస్థాయి మరిచి ముఖ్యమంత్రి పైనే విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, చిల్లర రాజకీయాలు చేసేది ఎవరో ప్రజలకు తెలుసునని అన్నారు.రైతు బంధు గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని, సంవత్సరాల పాటు కౌలు రైతులను, కిరాయి రైతులను పూర్తిగా విస్మరించి అసలు సాగు చేసే రైతును మోసం చేసింది బీఆర్ఎస్ అని విమర్శించారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన , యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగాన్ని పెంచిన వారు, ఇప్పుడు ప్రజలకు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ప్రజల మధ్యకు రావడానికి భయపడి ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసిన వారు, నేడు ప్రజల్లో తిరుగుతున్న ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రైతు ఆశీర్వాద సభ విజయవంతం చూసే మతి భ్రమించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని, ఇప్పటికైనా వారి పద్ధతి మార్చుకోకపోతే ప్రజల తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

### బీజేపీ ఎస్సీ మోర్చా ఇన్‌ఛార్జిగా బోయల వెంకట్



**ఖమ్మం కార్పొరేషన్, జూలై 11(జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంస్థాగత బలోపేతంలో భాగంగా కీలక నియామకాలు చేపడుతోంది. ఇందులో భాగంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న బోయల వెంకట్‌కు అధిష్టానం అదనపు బాధ్యతలు అప్పగించింది. కొత్తగా ఆయనను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సీ మోర్చా ఇన్‌ఛార్జిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కాంతి కిరణ్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కాంతి కిరణ్‌కు, అలాగే ఇతర పార్టీ రాష్ట్ర అగ్ర నాయకత్వానికి బోయల వెంకట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని, జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆశీస్సులతో అక్షర గుప్తా, దేవాన్ష్ గుప్తాల మంగళస్నాన వేడుక

**గుర్రంపోడు , జూలై 11(జనంసాక్షి):**

స్థానిక చింతపల్లిగూడలోని 'ది విలేజ్ ఆర్ట్' వేదికగా దుబ్బ అక్షర గుప్తా మరియు దుబ్బ దేవాన్ష్ గుప్తా ల 'మంగళ స్నానం' వేడుక శనివారం అత్యంత వైభవంగా జరిగింది. దుబ్బ పద్మలత మరియు దుబ్బ శ్రీనివాస్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో ఉదయం నుండి ఈ సాంప్రదాయ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శుభకార్యానికి రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పాశం గోపాల్ రెడ్డి, పాశం అలివేలమ్మ, దుబ్బ సంపత్, దుబ్బ రమ, మంద ప్రభాకర్ రెడ్డి, మరియు మంద పుష్పలత తదితర ప్రముఖులు హాజరై చిన్నారులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. వీరితో పాటు చిన్నారుల తాతలు, అమ్మమ్మ, నాయనమ్మ, తల్లిదండ్రులు, మరియు సాహితీ బంధువులందరూ ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు. సాంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోయిన చిన్నారుల ఉత్సాహం, మంగళవాయిద్యాలు, మరియు బంధువుల కోలాహలంతో వేదిక ప్రాంగణం అంతా పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. వచ్చిన అతిథులందరికీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకను విజయవంతం చేసినందుకు దుబ్బ పద్మలత, శ్రీనివాస్ గుప్తా దంపతులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**బీబీనగర్ (జనంసాక్షి):**



కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని శనివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు సకూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఎయిమ్స్ వద్ద గల హనుమాన్ ఆలయంలో బండి సంజయ్ పేరుపై పూజలు అర్చనలు చేయించి ఎయిమ్స్ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. వేడుకల్లో పాల్గొన్న బిజెపి అధ్యక్షులు అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్ మాట్లాడుతూ చిన్న పల్లెటూరు నుంచి వచ్చి ఆర్ఎస్ఎస్ నుంచి అంచలంచెలుగా ఎదిగి బండి సంజయ్ నేడు బిజెపి కేంద్ర హోం సహాయ మంత్రిగా ప్రజలకు సేవలను అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పసుల రామచందర్, జిల్లా ఎండోమెంట్ కన్వీనర్ సురకంటి జంగారెడ్డి, కౌలన్ లక్ష్మారెడ్డి, ముస్కే సుధాకర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు బర్ల ఐలయ్య, సురకంటి హరిప్రసాద్ రెడ్డి, రాంపల్లి రేణుక, కోశాధికారి పాదం గణేష్, నాయకులు ఉప్పలచారీ, భూత్అధ్యక్షులు నరసింహ యాదవ్, బాలరాజు, కవాడి నాగరాజు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి దుర్గామాత ఆలయాల వద్ద ప్రతి శనివారం గాయత్రీ యజ్ఞం

### సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, జులై 11 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణంలోని దుర్గా నగర్ కాలనీలో గల శ్రీ ఆంజనేయస్వామి దుర్గామాత ఆలయంలో శనివారం ఏకకుండి గాయత్రీ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శనివారం నిర్వహించే గాయత్రి యజ్ఞ కార్యక్రమంలో భక్తుల అదిక సంఖ్యలో పాల్గొనాలని ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించాలని సూచించారు. వర్షాలు బాగా కురిసి రైతులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆశించారు. యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అఖిల విశ్వ గాయత్రీ పరివార్ కొండమల్లేపల్లి వారు దుర్గామాత అమ్మవారికి సమర్పించిన చీరను డ్రా ద్వారా అందించారు. డ్రాలో పట్టణానికి చెందిన మంజుల అమ్మవారి చీరను దక్కించుకున్నారు. స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి చేతుల మీదుగా చీరను అందజేశారు. అనంతరం యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, గాయత్రి పరివార్ సబ్యులు వింజమూరు చంద్రమౌళి, దాచేపల్లి వెంకటేశ్వర్లు, ఏరుకొండ రాము, నడ్డి శంకర్, నరసింహా, పరశురాం, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శిగా మేకల రాజేందర్ రెడ్డి నియామకం




కొండమల్లేపల్లి, జులై 11 (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. నల్గొండ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శిగా ఆయనను నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం పట్ల దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా నూతనంగా డిసిసి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మేకల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నల్గొండ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మా ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే బాలు నాయక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. సౌమ్యుడు, సిఎం రేవంత్ రెడ్డి అభిమాని కొండమల్లేపల్లి మండల ప్రజల అభిమాన నేత మేకల రాజేందర్ రెడ్డికి జిల్లా స్థాయి పదవి దక్కడంపై కుటుంబ సభ్యులు ఆత్మీయులు బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు అఖిలపక్ష నాయకులు వారికి శు భాకాంక్షలు అభినందనలు తెలిపారు.



## ఎస్.ఐ వేధిస్తున్నాడంటూ.. పోలీస్ స్టేషన్ ఎదుట యువకులు ధర్నా..

**చండూరు, జూలై 11 (జనంసాక్షి)** చండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివకుమార్ తీరుపై స్థానిక యువకులు, రాజకీయ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం రోజు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఎస్ఐ తన బాధ్యతలను విస్మరించి, వ్యక్తిగత పగలు, కుల విద్వేషాలను మనసులో పెట్టుకొని అమాయకులపై కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానిక యువకులు ఆరోపించారు.గతంలో జరిగిన ఒక చిన్నపాటి గొడవను సాకుగా చూపి, ఒక వర్గానికి చెందిన సుమారు 16 మంది యువకులను అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌లో విపరీతంగా కొట్టి రిమాండ్‌కు తరలించారని వారు పేర్కొన్నారు. అవతలి వర్గం వారు తప్పు చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎస్.ఐ పక్షపాత వైఖరికి అద్దం పడుతోందని మండిపడ్డారు. మొగుదాల రవి అనే వ్యక్తి సోషల్ మీడియా(వాట్సాప్)లో వచ్చిన ఒక రాజకీయ ప్రకటనను తన స్టేటస్‌గా పెట్టుకున్నందుకు గాను, ఎస్ఐ అతనిపై గత పది రోజులుగా వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై మాజీ ఎంపీ బాల్క సుమన్ ద్వారా డీఎస్పీ శివరాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, డీఎస్పీ ఎస్.ఐని మందలించినప్పటికీ ఆయన తీరు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు ఉదయం మళ్లీ మొగుదాల రవిని స్టేషన్‌కు పిలిపించి, అతని ఫోన్ లాక్కుని బెదిరింపులకు గురిచేశారని, దీనిపై అడగడానికి వెళ్లిన వారిని కూడా దుర్భాషలాడారని వారు ఆరోపించారు.ఎస్.ఐ శివకుమార్ ప్రవర్తన చండూరు పరిధిలో ఏమాత్రం బాగోలేదని, ప్రజలకు అందుబాటులో ఉండకపోగా, కనీసం ఫోన్ చేస్తే స్పందించే సంస్కారం కూడా ఆయనకు లేదని

## జనాభా అభివృద్ధి కంటే మానవ వనరుల అభివృద్ధిపై దృష్టి సారించాలి

**తుంగతుర్తి జులై 11 (జనం సాక్షి)** జనాభా అభివృద్ధి కంటే మానవ వనరుల అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వైద్యాధికారి లింగమూర్తి అన్నారు, శనివారం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆశలు ఆకాంక్షలను వారి భవిష్యత్తు కోసం సహకారం చేద్దాం అనే నినాదంతో ముందుకు పోదామని అన్నారు, ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా పెరుగుతున్న జనాభా కారణంగా ఏర్పడుతున్న సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం మరియు మానవ హక్కుల ప్రాధాన్యతను వివరించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భారతదేశ జనాభా 146 కోట్లకు చేరుకున్నప్పటికీ సంతాన ఉత్పత్తి రేటు తగ్గిందని అన్నారు,దేశంలో జనాభా నియంత్రణలో ఆరోగ్య శాఖ కీలక పాత్ర



పోషిస్తోందని పేర్కొంటూ, కుటుంబ నియంత్రణ కోసం అందుబాటులో ఉన్న తాత్కాలిక పద్ధతులైన యు సిడి చాయ్ మాత్రలు, ఓరల్ కాంట్రాసెప్టివ్ మాత్రలు, ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ మాత్రలు, నిరోధ్ (కండోమ్‌లు), అంతర ఇంజెక్షన్ వంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులైన మహిళలకు ట్యూబెక్టమీ , పురుషులకు వాసెక్టమీ చేయించుకోవాలని ప్రజలకు సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అనంతరం వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ మాణిక్య, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ భూమిక, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, యాదగిరి, చారి, నర్సింగ్ ఆఫీసర్ పప్పోజు రాజు, ఫార్మసీ ఆఫీసర్ శోభారాణి, ఏఎన్ఎంలు రూప, మౌనిక మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు ప్రక్రియను సజావుగా కొనసాగించాలి

**తుంగతుర్తి, జూలై 11,(జనం సాక్షి)** ఓటరు నమోదు ప్రక్రియను సజావుగా కొనసాగించాలని తాసిల్దార్ దయానందం అన్నారు, శనివారం మండలంలోని పలు గ్రామాలలో బిఎల్ఓ లు నిర్వహించే ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు, బిఎల్ఏ లు, రాజకీయ పార్టీ నాయకుల సమన్వయంతో వేగవంతంగా చేయాలని సూచించారు,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం మండలంలో 70 శాతం చేయడం జరిగిందని మిగిలిన ఓటర్ల జాబితా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఓటర్లకి ఇచ్చిన ఫామ్స్ ని బిఎల్ఓ లు తప్పనిసరిగా ఓటర్లు తెలిపిన వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఇప్పటివరకు కూడా ఓటర్లు ఫామ్స్ తీసుకొని యెడల తాహాసిల్దార్ కార్యాలయం లో కాల్ సెంటర్ కు తెలపవచ్చని అన్నారు. ఓటర్లు



సచివాలయాల దగ్గర ఫామ్స్ తీసుకొని 14వ తేదీ లోపల వివరాలు పొందు పరచి సచివాలయం సిబ్బందికి ఇవ్వాలని బూత్ ఏజెంట్లు కూడా సహకరించాలని తెలిపారు.




## సన్ షైన్ హైస్కూల్లో ఎన్నికల కోలాహలం

**చండూరు, జూలై 11 (జనంసాక్షి)** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ హై స్కూల్ నందు స్కూల్ పీపుల్ లీడర్ ఎలక్షన్స్ లో భాగంగా అమ్మాయిల తరపున పోటీ చేసిన టీ.సిరి, ఎన్.మధు శ్రీ, పి.సుష్మా స్వరాక్షి, డి. అక్షిత అబ్బాయిల తరపున సి.హెచ్.జగదీష్, బి.భవాని శంకర్, కె.మణివర్మ, బి.జోయల్ పోటీ చేయడం జరిగింది. వీరి నుండి స్కూల్ పీపుల్ లీడర్ గర్ల్, స్కూల్ పీపుల్ లీడర్ బాయ్ లను ఎన్నుకోవడం కొరకు పాఠశాల విద్యార్థులందరికీ ఎన్నికలు జరిగే విధానాన్ని అవగాహన కల్పించడం కోసం స్థానిక సంస్థలలో బ్యాలెట్ పేపర్ తో జరిగే ఎన్నికల మాదిరిగా ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్రత్యేక గుర్తును కేటాయించి ప్రచార నిర్వహణకు కొంత సమయాన్ని కేటాయించి ప్రచారం చేసుకున్న తర్వాత నమూనా ఎన్నికల విధానంలో ఎన్నికలను నిర్వహించి స్కూల్ పీపుల్ లీడర్ గర్ల్ గా పి సుష్మా స్వరాక్షి మరియు స్కూల్ పీపుల్ లీడర్ బాయ్ గా కె.మనీ వర్మ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాలలో అభివృద్ధి కొరకు తమ వంతు సలహాలు సూచనలు చేస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా సన్ షైన్ విద్యార్థులను తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న గారు మాట్లాడుతూ.. చిన్న వయసు నుండే విద్యార్థిని విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహనను కలిగించడం ద్వారా సమాజంలో రేపటి పౌరులుగా తీర్చిదిద్దబడే నేటి విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడం నేర్చుకోవడం జరుగుతుందని తద్వారా సమాజం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతూ భారతదేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం టు ముచ్చర్ల మీదగా ఏన్కూర్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలి

**జిల్లా ఆర్ అండ్ బి శాఖ అధికారు లు ప్రజల న్యాయమైన సమస్యలపై చొరవ చూపాలి**

**జనతా పార్టీ మండల అధ్యక్షుడు జరపల రామారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు**



**కామేపల్లి జూలై 11 (జనం సాక్షి):**
కామేపల్లి మండలం పరిధిలోని ముచ్చర్ల గ్రామం యందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రామారావు అధ్యక్షుతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ముచర్ల ఆర్ అండ్ బి రోడ్డు పై గల నిమ్మవాగు దగ్గర ధర్నా నిర్వహిస్తూ ఖమ్మం నుండి ముచర్ల మీదుగా మద్దులపల్లి తిమ్మారావుపేట నుండి ఎన్కూర్ మండలం కు చేరుకునే ఈ ఈ ప్రధాన రహదారి ఆర్ అండ్ బి రోడ్డుకు మారమ్మతులకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ఇప్పటి ప్రభుత్వం కుడా నిర్లక్ష్యం వహించడం కారణంగా లోతైన గోతులు ఏర్పడి ఎంతో మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు యాక్సిడెంట్ అయి ప్రాణాలు వదిలి ఉన్నారు. అలాగే స్కూల్ కి వెళ్లే పిల్లల బస్సులు ఆటోలు టూవీలర్లు అంబులెన్సులు నిత్యావసర వస్తువులు పాల వ్యాను తదితర అవసరాకు ఇబ్బంది కరంగా మారి ఉంది జిల్లా ఆర్ అండ్ బి అధికారులు ఇకనైనా చొరవ చూపి ఆ ఆర్ అండ్ బి రోడ్డును మారమ్మతులు చేపట్టి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా ప్రభుత్వ పాలనలో ఈ సమస్యను పరిష్కార మార్గం చూపాలని వెంటనే రోడ్డు మరమ్మత్తులను చేపట్టి చిత్తశుద్ధితో చాటుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని వారు పేర్కొన్నారు గత 8 సంవత్సరాలనుండి మారమ్మతులు చేపట్టక అస్తవ్యాష్టంగా రాళ్లు మొత్తం తెలి రెండు చక్రాల బండ్లు కూడ నడవలేని దుస్థితి కనబడుతుందని రాష్ట్ర ప్రభుత్వంలో జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు ఆ రోడ్డుకు మారమ్మతులు చేపట్టాలని. చేపట్టలేని పక్షంలో బిజెపి పార్టీ కార్యకర్తలతో దశలవారీగా ఉద్యమాలు ఆందోళనలు రైతులను ప్రజలను ఏకం చేసి ఉద్యమాలు కొనసాగిస్తామని తెలుపుతూ హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా శ్రీను నాయక్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ రామ చంద్రయ్య. రాష్ట్ర నాయకులు భాగం రంగారావు. మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్ భాస్కర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి**



**కల్లూరుజూలై 11 (జనంసాక్షి)**
రోడ్డు ప్రమాదంలో గాయపడి కల్లూరు లోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్య చికిత్సలు పొందుతున్న పలువురు బాధితులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం పరామర్శించారు. కల్లూరు లోని పుల్లయ్య బంజారా రహదారి ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు చింతకాని మండలం లో శుక్రవారం జరిగిన రైతు ఆశీర్వాద సీఎం సభకు వెళుతూ కొణిజర్ల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి సుమారు 15 మందికి స్వల్ప గాయాలు కాగా ఖమ్మం తరలించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి కల్లూరు తీసుకొచ్చారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గాయపడిన వారిని చేర్పించి వారికి వైద్య సేవలు అందిస్తున్నారు. సమాచారంతెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించి గాయాల పాలై వైద్య చికిత్సలు పొందుతున్న పలువురిని పరామర్శించి, స్వయంగా ప్రభుత్వ డాక్టర్స్ తో వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం లో గాయపడిన వారికీ మెరుగైన వైద్య సహాయం అందించాలి అని ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్ , వైద్యులకు వైద్య సిబ్బందికి సూచించారు. గాయపడిన వారికీ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్, శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి , కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, కల్లూరు పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ , ఆలకుంట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొట్టిన కారు

### దేవరకొండకు చెందిన వ్యక్తి దుర్మరణం




**పెద్దవూర జూలై 11(జనంసాక్షి)**
దేవరకొండకు చెందిన శ్రీరామదాసు (40, తండ్రి: చక్రపాణి) మరో ఇద్దరితో కలిసి శనివారం (11/07/2026) నాడు ఒక శుభకార్యానికి హాజరై, తిరిగి కారులో (నెంబర్: TS-08-HF 0362) దేవరకొండకు బయలుదేరారు. సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో వారి కారు పెద్దవూర మండలంలోని లింగంపల్లి గ్రామ శివారుకు చేరుకుంది. అదే సమయంలో దేవరకొండ వైపు నుండి హాలియా వైపు వెళ్తున్న లారీ (నెంబర్: TG-05-U-6349), వీరి కారు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాద తీవ్రతకు కారు వెనుక సీట్లో కూర్చున్న శ్రీరామదాసు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

**ఇద్దరికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**
ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న డ్రైవర్ ముత్యాలుతో పాటు కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి ప్రవీణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు, పోలీసులు స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పెద్దవూర పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ (రావి) స్పందిస్తూ.. ప్రమాదంపై పూర్తి స్థాయి ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి, మరిన్ని వివరాలు వెల్లడిస్తామని మీడియా మిత్రులకు తెలియజేశారు



## అరుణోదయ నాగన్న ఆశయాలను కొనసాగిద్దాం




**భూదాన్ పోచంపల్లి, జూలై 11 (జనం సాక్షి):**
అరుణోదయ నాగన్న ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు సంతాప సభ నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ కామ్రేడ్ నాగన్న తన జీవితాంతం విప్లవ ఉద్యమం, సాంస్కృతిక ఉద్యమం కోసం అంకితభావంతో పనిచేశారని అన్నారు. ప్రజల చైతన్యం కోసం తన జీవితాన్నే ధారపోసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. అరుణోదయ వ్యవస్థాపకుడు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, కవి, గాయకుడు, రచయిత, కళాకారుడిగా నాగన్న విశిష్ట సేవలందించారని తెలిపారు. తన ఇంటి పేరునే “అరుణోదయ”గా మార్చుకుని గత ఐదు దశాబ్దాలుగా రైతులు, కూలీలు, కార్మికులు, పీడిత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తన ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని చెప్పారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరంతరం ప్రశ్నిస్తూ, అనేక మందిని ప్రజా పోరాటాల వైపు నడిపించారని పేర్కొన్నారు. దోపిడీ, పీడన, అసమానతలు లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా రాజ్యహింస, నిర్బంధాలను ఎదుర్కొంటూ చివరి శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు నాగన్న అని అన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల నరసింహ, పి. బాలయ్య, రచ్చ వెంకటేష్, పి. వసంత తదితరులు పాల్గొని కామ్రేడ్ నాగన్నకు నివాళులర్పించారు.

## రోడ్లపై పశువులను వదిలితే రూ.2వేల జరిమానా..!

### చండూరు మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక



**చండూరు జూలై 11 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ పరిధిలో రహదారులపై పశు వులను స్వేచ్ఛగా వదిలిపెట్టే యజమానులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై కొందరు యజమానులు తమ పశువులను వదిలేయడం వల్ల నిరంతరం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, తీవ్ర ట్రాఫిక్ అంతరాయంతో పాటు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, రహదారుల వెంట ప్రతిష్టాత్మకంగా నాటిన మొక్కలను సైతం ఈ పశువులు తినివేస్తూ పచ్చదనానికి నష్టం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇకపై నిబంధనలు ఉల్లంఘించే వారిపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. మెయిన్ రోడ్లపై స్వేచ్ఛగా సంచరించే ఆవులు, ఎద్దులను అధికారులు స్వాధీనం చేసుకుని నేరుగా గోశాలలకు తరలిస్తారు. పట్టుబడిన మేకలను బహిరంగంగా వేలం వేయడం జరుగుతుంది. పట్టుబడిన ప్రతి పశువుకు యజమానులకు రూ. 2,000/- చొప్పున జరిమానా విధిస్తారు. జరిమానాతో పాటు ఆయా పశువుల రవాణా, సంరక్షణ మరియు నిర్వహణకు అయ్యే ఖర్చులను కూడా యజమానుల నుంచే వసూలు చేస్తారు. పట్టణ పరిశుభ్రత, పచ్చదన పరిరక్షణ, ప్రజల ప్రాణ భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా మెలగాలి. పశువుల యజమానులు వాటిని రోడ్లపైకి వదలకుండా తమ ఆధీనంలోనే ఉంచుకోవాలి.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐ ను సన్మానించిన సర్పంచ్ శ్రీను

**ఎస్సై గోపికృష్ణను సన్మానం చేస్తున్న సర్పంచ్ ఇటికాల శ్రీను పార్టీ కార్యకర్తలు**

**పెన్ పహాడ్, జూలై 11 (జనంసాక్షి) :**
గత 20 నెలలుగా ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న ఎస్సై ను మాచారం గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీను శనివారం శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విధుల పట్ల ఎస్సై చూపెట్టిన క్రమశిక్షణను, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులను అక్కున చేర్చుకొని న్యాయం జరిగే వరకు తోడుండే విధానంను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని ఒక గోపికృష్ణ ఎక్కడ విధులు నిర్వహించినా నిజాయితీతో వ్యవహరిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అని రెడ్డి సందీప్ సరితా రెడ్డి,



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లక సైదులు, గడ్డం జగన్మోహన్ రెడ్డి, రామయ్య, మస్తాన్, మధు, చిత్రం వెంకన్న, దేవయ్య, వెంకటరెడ్డి, చౌదయ్య తదితరులు పాల్గొన్నారు.

దుగ్యాల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో

# స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

○ ప్రిన్సిపాల్ గరిడి విజయ్ భాస్కర్



పి.ఏ.పల్లి,జూలై 11(జనంసాక్షి): పి.ఏ.పల్లి మండలంలోని దుగ్యాల లో తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గరిడి విజయ్ భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాల విభాగంలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు,అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరానికి మరియు ద్వితీయ సంవత్సరానికి ఎంపీసీ, బైపిసి,సీఈసీ మరియు ఏసీఈ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోనికి ప్రవేశాలకు పొందుటకు విద్యార్థులు సోమవారం పాఠశాలలో సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం చరవాణి నెంబర్ 8332063445 సంప్రదించాలని తెలిపారు.

# అభివృద్ధి పనులలో సహకరించాలి..



కనగల్లు, జూలై 11 (జనంసాక్షి) అభివృద్ధి పనులలో ప్రతి ఒక్కరు సహకరించాలి తప్ప ప్రజలలో లేనిపోని అపోహలు సృష్టించవద్దని కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ నాయకులను కోరారు. మండల కేంద్రంలో జంక్షన్ పనులలో భాగంగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రాన్ని జంక్షన్ గా అభివృద్ధి పరచడంలో కొందరు ఆస్తి నష్టం జరుగుతుందని బాధపడుతున్నారని, ఆర్ అండ్ బి నిబంధన ప్రకారం రోడ్డును ఎంతవరకు విస్తరణ చేయాలని ఆ అంచనాల ప్రకారమే నిర్మాణాలు జరుగుతాయని ఒకవేళ వారి నిబంధనల ప్రకారం ఎవరైతే తమ భవనములను ముందుకు జరిగి నిర్మాణం చేసుకున్నా రో వాటిని మాత్రమేఅధికారులు తొలగిస్తారే తప్ప కావాలని ఎవరి జోలికి వెళ్లరని ఇది ప్రజలు గమనించాలని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగిన అభివృద్ధి తప్ప పది సంవత్సరాలు టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ కూడా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ప్రస్తుతం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఇటీవలనే ధర్వేశిపురం ఎల్లమ్మ ఆలయం వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తో పాటు రోడ్డును విశాలపరిచి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే కనగల్ చౌరస్తాను. జంక్షన్ గా మార్చుకొని కనగల్ గ్రామం వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్ల ఏర్పాటుతోపాటు నాలుగు లైన్ల రోడ్డును నిర్మించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కనగల్లు మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ భవననిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, జంక్షన్ ఏర్పాటుతో బు దుమర్లపల్లి లచ్చగూడెం గ్రామాల వరకు రోడ్డు వెడల్పుతో విశాలమైన గ్రామాలుగా రూపాంతరం చెంది వ్యవసాయ ,వ్యాపార రంగాలల అభివృద్ధి చెందుతాయని, త్వరలో కనగల్లు మునిసిపాలిటీగా మారే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని ఏ గ్రామంలో సమస్యలు నెలకొన్న వాటిని తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వ్యక్తి మీద కోపంతో ప్రజలను ఇబ్బంది పెట్టే చౌకబారు రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. ధర్వేశిపురం గ్రామ సర్పంచ్ రాయల శేఖర్, కనగల్లు గ్రామ ఉపసర్పంచ్ మండల చంద్రయ్య, సింగం పెద్దలు, బి నరేందర్, పందుల రాజా, పెద్దలు నగేష్, వెంకన్న, సతీష్, కృష్ణయ్య, ఆంజనేయులు, పెరిక శ్రీను, ఆదిమల్ల సైదులు, వెంకన్న, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన రెవెన్యూ అధికారులు



చింతలపాలెం (జనంసాక్షి) సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలోని బూత్ నంబర్లు 165,167 లో కొనసాగుతున్న సర్ ప్రక్రియను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)ఆత్రేయ పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ పనుల పురోగతి, దరఖాస్తుల స్వీకరణ,అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఓటరుకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్ ప్రక్రియను పారదర్శకంగా,సమగ్రంగా నిర్వహించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎ, బిఎల్ఓ వెంకట నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పట్ట పగలే వెలుగుతున్న వీధిలైట్లు

# అధికారుల నిర్లక్ష్యమా..

### పంచాయితీ పాలకవర్గం పట్టించకపోవడం





వలిగొండ, జూలై 11(జనంసాక్షి) మండలంలోని ప్రతి వీధి వీధిన పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలు. అధికారుల నిర్లక్ష్యమా.. లేక పంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడం తెలియదు కానీ. మండలంలోని నిరంతరం వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయి. పగటివేలలో సహితం వెలుగుతుండడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది గ్రామపంచాయతీకి అదనపు భారం అని తెలిసినప్పటికీ ఆ పాలకవర్గం పట్టించుకోకపోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యుత్ వృధా అరికట్టాల్సిన ట్రాన్కో అధికారులు కూడా చూసి చూడనట్లుగా వివరిస్తున్నారని విమర్శలున్నాయి. ఇప్పటికైనా వీధిలైట్లకు ఆన్ ఆఫ్ స్విచ్లు ఏర్పాటుచేసి పగలు వెలగకుండా చూడాలని కోరుతున్నారు.





వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుతో

# భూగర్భ జలాలను పరిరక్షిద్దాం

### మున్సిపల్ కమిషనర్ నాగరాజు

నేరేడుచర్ల (జనంసాక్షి) పట్టణ ప్రజలందరూ తమ ఇళ్లు, అపార్ట్మెంట్లు, వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల భవనాలలో తప్పనిసరిగా వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు కోరారు.కమిషనర్ ఽ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు పురపాలక సంఘం పరిధిలో కార్యాలయ సిబ్బంది, ప్రజలతో ప్రమాణం " చేయించారు.ఈ సందర్భంగా ప్రస్తుతం భూగర్భ జలాల మట్టం క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో, ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి భూమిలోకి ఇంకించే విధంగా రూఫ్టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని.ఈ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు, తాగునీటి కొరతను తగ్గించేందుకు మరియు భవిష్యత్ తరాలకు నీటి వనరులను పరిరక్షించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వర్షపు నీటి సంరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని,ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పట్టణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ నీటి భద్రత కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌ను, ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటమే మార్గం



సంస్థాన్ నారాయణ పురం. జూలై 11 జనం సాక్షి కార్మికుల హక్కుల పరిరక్షణకు శ్రమ చట్టాలు అమలు, కనీస వేతనాల పెంపు కోసం కార్మికుల ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు.మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన ఏఐటీయూసీ నాలుగవ మహాసభల అరుణ పతాకాన్ని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు బొలగాని సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ మండల మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అమలవుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే చర్యలు ఆందోళన కరమని పేర్కొన్నారు. అదేవిధంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కనీస వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తదనంతరం ఐ ఎన్ టి యు సి నుండి ఏఐటీయూసీ లోకి పూలమాని శంకర్, దుర్గం ప్రభాకర్ లు ఏఐటియుసి చేస్తున్న ఉద్యమాలకు ఆకాశితులై జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ సీపీఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లె మల్లారెడ్డి, సర్పంచ్ ముత్యాల అంజయ్య, దుబ్బాక సంజీవ, పూలమోని గిరి, జనగాం శంకర్, పాలకూర లక్ష్మమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, ట్రాక్టర్ యూనియన్, పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బాలికలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి: ప్రిన్సిపల్ రూప



బీబీనగర్ (జనంసాక్షి): పాఠశాలల్లో చదువుతున్న బాలికలు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సాంఘిక సంక్షేమ బాలికల ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ రూప అన్నారు. బీబీనగర్ లోగల ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలలో శనివారం విద్యార్థి ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థినిలు వసుంధర, పవిత్ర, శ్రీవిద్య, మనిషా, అర్పితలకు బాధ్యతలు అప్పగిస్తూ ప్రమాణస్వీకారం చేయించారు. ప్రిన్సిపల్ రూప మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చు కోవడం వలన భవిష్యత్తులో విద్యార్థులు మంచి నాయకులుగా ఎదుగుతారని అన్నారు. క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించు కోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని పేరెంట్స్ స్కూల్ డెవలప్మెంట్ కమిటీని ఎన్నుకున్నారు . బాలకృష్ణ, సునీత, అశ్విని, ప్రదీప్, పుష్పలత, పరమేశ్వరి, సంధ్యారాణి, ఉపేందర్, దానయ్య, అరుణ, జ్యోతి బసు, అందాలు స్కూల్ డెవలప్మెంట్ కమిటీకి ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ బృందంతో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించి పాఠశాలలోని తరగతి గదులను, వసతి గదులను, భోజనశాలను పేరెంట్స్ కమిటీ మెంబర్స్ పరిశీలించారు.

# పోలవరం ముంపు పై మౌనం వీడాలి

- బ్యాక్‌వాటర్ వాస్తవాలను ప్రజల ముందుంచాలి
- వరదలపై అధికార యంత్రాంగం సమన్వయంతో కదలాలి
- అసంపూర్తి కరకట్టను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- కల్లూరి, రావులపల్లి డిమాండ్..



భద్రాచలం జూలై 11 (జనంసాక్షి)

పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో భద్రాచలానికి పొంచి ఉన్న ముంపు ముప్పు పై ప్రభుత్వాలు మౌనం వీడి వాస్తవాలను ప్రజల ముందుంచాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు రావుల పల్లి రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గోదావరి ఉగ్రరూపం దాల్చిన ప్రతిసారీ హడావుడి చేయడం, వరదలు తగ్గగానే సమస్యను గాలికొదిలేయడం అధికార యంత్రాంగానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. రాబోయే వరదలను దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కదిలి ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని వారు స్పష్టం చేశారు. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలం, పరిసర ప్రాంతాలకు ఎంతమేర ముంపు ప్రమాదం ఉందనే అంశంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని, శాస్త్రీయ నివేదికలు, బ్యాక్‌వాటర్ లెక్కలను దాచిపెట్టకుండా బహిర్గతం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. భద్రాచలం మనుగడను ప్రశ్నార్థకం చేసే ప్రమాదంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు నెపం నెట్టడం మాని శాశ్వత పరిష్కారం చూపాలని హెచ్చరించారు. వరదల నుంచి భద్రాచలాన్ని రక్షించాల్సిన కరకట్ట నిర్మాణం అసంపూర్తిగా ఉండటం పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణం నుంచి మారుమూల ఏజెన్సీ గ్రామాల వరకు నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గిరిజన గ్రామాలు విషజ్వరాల గుప్పిట్లో చిక్కుకున్న తర్వాత వైద్య బృందాలను పరుగులు పెట్టించడం కాకుండా ముందస్తుగానే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి ప్రతి గిరిజన గ్రామంపై ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న పనుల్లో రాజీకి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, భక్తుల సౌకర్యాలు, ఆలయ ప్రతిష్ఠకు అనుగుణంగా అభివృద్ధి పనులు సాగాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సరాటి ప్రసాద్ కంచర్ల జమలయ్య, కంభం మెట్టు శ్రీను, మా రెడ్డి శివాజీ మిసాల భాస్కరరావు, ఎస్వీఎస్ నాయుడు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, మహేష్, సాధన పల్లి సతీష్ వేణు గుంజ రామారావు, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు తదితరులు పాల్గొన్నారు



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

## శ్రీ సిటీ ఛైర్మన్ వెంకట్రావు..

ఖమ్మం రూరల్, జూలై 11(జనం సాక్షి):

మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల ఆర్థిక ఎదుగుదల సమాజ ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని శ్రీసిటీ ఛైర్మన్ గరికపాటి వెంకట్రావు తెలిపారు. మాతృశ్రీ సంస్థ ఆధ్వర్యంలో శ్రీసిటీలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు శనివారం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. గతంలోనూ కుట్లు, అల్లికలు నేర్చుకున్న మహిళలకు శ్రీసిటీ ఛైర్మన్ గా సొంత నిధులతో కుట్టు మిషన్లు అందజేసిన -విషయం విధితమే. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు కేవలం మిషన్ నేర్చుకోవడానికి పరిమితం కాకుండా ఇప్పుడు ఉన్న -అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపారపరమైన ఆలోచనలు చేయాలన్నారు. వివిధ సంస్థల నుంచి ఆర్డర్లు పొంది తద్వారా జీవనోపాధికి మార్గాన్ని ఏర్పరచుకోవాలని వెంకట్రావు సూచించారు. నేడు ఉన్న సమాజంలో మహిళలకు సైతం పలు అవకాశాలు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకున్న వారు ముందు వరుసలో ఉన్నారని ఆయన తెలిపారు. శ్రీసిటీ అనేది రాష్ట్రంలోనే ఒక బ్రాండ్ మార్క్ కానుందని దానికి అందరూ సహకరించాలన్నారు. కేవలం నివాస పరంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా అన్ని వసతులు ఉన్నటువంటి ప్రాంతంగా తీర్చిదిద్దనున్నామని వెంకట్రావు తెలిపారు. ఇప్పటికే విద్య పరంగా చేయూతనిచ్చామని రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలతో శ్రీసిటీని -ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్‌రెడ్డి, రమేష్, మాజీ సర్పంచ్ పాండు పాల్గొన్నారు.

# కల్లూరు చేరుకున్న గోదావరి జలాలకు అన్నదాతల ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు



కల్లూరు జూలై 11(జనంసాక్షి)

సీతారామ ప్రాజెక్టు ద్వారా విడుదలైన గోదావరి జలాలు కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం రెగ్యులేటర్ 72వ కిలోమీటర్ లాకులు వద్దకు చేరుకోవడంపై మండల రైతు సోదరులు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోట్రూ అర్జున్ రావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఘనత రాష్ట్ర ప్రభుత్వానిది మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతర కృషిదేనని కొనియాడారు. శనివారం సాయంత్రంకల్లూరు మున్సిపాలిటీ కప్పల బంధం గ్రామ సమీపాన సాగర్ ప్రధాన కాలువ 72వ కిలోమీటర్ వద్ద రెగ్యులేటర్ లాకులవద్ద వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నది హారతితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగాజిల్లా కాంగ్రెస్ నాయకులుపసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు" భగీరథ ప్రయత్నం. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సుభిక్షం చేయాలనే లక్ష్యంతో పట్టుబట్టి, ప్రత్యేక శ్రద్ధతో యుద్ధప్రాతిపదికన ఈ పనులను పూర్తి చేయించారని కొనియాడారు.కృష్ణా జలాల కొరతతో ఎండబెడుతున్న ఖమ్మం, సత్తుపల్లి, వైరా ఆయకట్టురైతులనుఆదుకునేందుకు మంత్రి తుమ్మల" ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించి, విద్యుత్ లైన్లు పంప్‌హౌస్‌లను పునరుద్ధరింపజేశారని వివరించారు.గోదావరి జలాలను వైరా, కల్లూరు ఆయకట్టుకు అనుసంధానించడం ద్వారా ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్నాన్ని మంత్రి "తుమ్మల" సాకారం చేశారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు జాస్తి శ్రీనివాసరావు, కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం

## సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..



ఖమ్మం రూరల్, జూలై 11 (జనంసాక్షి):

ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 35,91,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మూడు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తమ్మడపల్లిలో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్

మర్రిగూడ,జూలై 11 (జనంసాక్షి)

ప్రత్యేక ఓటరు నమోదు, ధృవీకరణ కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ శనివారం తమ్మడపల్లి గ్రామాన్ని సందర్శించి కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి నిర్వహిస్తున్న ఓటరు నమోదు, వివరాల ధృవీకరణ, పెండింగ్ దరఖాస్తుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గడువు సమీపిస్తున్నందున ఇంకా నమోదు పూర్తి చేసుకోని అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న తమ్మడపల్లి గ్రామస్తులు గ్రామానికి వచ్చి తమ ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు వంటి ప్రక్రియలను నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పాండురంగ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓ సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# చివరి ప్రయాణంలో అండగా నిలిచిన అన్నం ఫౌండేషన్

ఖమ్మం, (జనంసాక్షి) :

బీహార్ రాష్ట్రంలోని సివాన్ జిల్లాకు చెందిన భూషణ్ పర్వత్ (45) జీవనోపాధి కోసం బెంగళూరులో వలస కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అనారోగ్యానికి గురైన ఆయన స్వస్థలానికి వెళ్లేందుకు రైలులో బయలుదేరగా, విజయవాడ దాటిన అనంతరం ప్రయాణ మధ్యలోనే మృతి చెందాడు. రైల్వే అధికారులు మృతదేహాన్ని ఖమ్మం రైల్వే స్టేషన్‌లో దించి, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వెంట ఉన్న బంధువు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు బీహార్ నుంచి ఖమ్మం చేరుకున్నారు. అయితే మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో, ఖమ్మంలోనే అంత్యక్రియలు నిర్వహించాలని రైల్వే పోలీసులను వేడుకున్నారు. దీనిపై స్పందించిన రైల్వే పోలీసులు అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది మార్చురీకి చేరుకుని, రైల్వే పోలీసులు, ఆసుపత్రి సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని తెల్లని వస్త్రంలో చుట్టి, పూలు, పూలమాలలతో గౌరవప్రదంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు, రైల్వే పోలీసులు సమక్షంలో బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి హిందూ సంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించారు. అనంతరం అస్థికలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం: రేగా కాంతారావు

## సీఎం రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విమర్శలు

**కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విలేకరుల సమావేశం**



**కొత్తగూడెం (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇచ్చిన హామీలను, అమలు చేయలేక వాటికి ప్రజలకు సమాధానం చెప్పలేక సంస్కారహీన వంతమైన మాటలు మాట్లాడుతున్నాడని తీవ్రంగా విమర్శించారు. రేవంత్ రెడ్డి పట్టపగలు 50 లక్షలతో దొరికిన దొంగని..ఢిల్లీకిపోతే దొంగను చూసినట్లు చూస్తున్నారని రేవంత్ రెడ్డి వాస్తవం ఒప్పుకున్నాడని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి బూతు పురాణం వినలేక మహిళలు చెవుల్లో దూదులు పెట్టుకుంటు న్నారని, బీఆర్ఎస్ పార్టీ నాయకుల పట్ల ప్రజా స్పందన చూసి హరీష్ రావు, కేటీఆర్ పై రేవంత్ రెడ్డికి పిచ్చి కుక్క కరిచిన మాదిరిగా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. రైతులను నట్టేట ముంచిందే కాంగ్రెస్ పార్టీ ,రేవంత్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ నాయకులనుచర్చలకు రమ్మని సవాల్ చేస్తారు పోలీసులను పెట్టి అరెస్ట్ చేస్తారని విమర్శించారు..రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ ఎంత మందికి జరిగిందిదో బహిరంగ ప్రకటన చేయాలని సవాల్ చేశారు..మూడు పంటలకు రైతు భరోసా అన్నాడు,2024 ,2025 లో ఎగ నామం పెట్టాడని విమర్శించారు. పసుపు బోర్డు, మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను తిరిగి ఎప్పుడు ఓపెన్ చేస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులకు కూలీలకు రైతు బీమా ఏమైంది, పోడుభూములకు పట్టాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను ముగ్గురు మంత్రులు పోటీపడి సాగర్ కెనాల్ కింద భూములకు తరలిస్తూ భద్రాద్రి జిల్లా రైతాంగం నోట్లో మన్ను కొడుతున్నారని విమర్శించారు. యూరియా యాప్ వల్ల ఒక రైతుకు ఉపయోగం లేదన్నారు.50 లక్షల రూపాయలతో అడ్డంగా దొరికిన దొంగవు.. రేవంత్ రెడ్డి లక్కీ నెంబర్ 9. వచ్చే ఎన్నికల్లో 9సీట్లు కూడా రావన్నారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు నుండి50 వేలు, కాంట్రాక్టర్ నుంచి లక్ష కాంగ్రెస్ దోచుకుంటున్నారని విమర్శించారు. ఏడు రకాలు సాగు చేస్తేనే కొనుగోలు చేస్తామని మీ నాయకులకు ప్రభుత్వం చెప్తుంది ప్రభుత్వంపై ప్రజలకు రైతులకు నమ్మకం పోయిందన్నారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శులుగా ఉట్కూరి వేమన్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డి





**కొండమల్లేపల్లి, జూలై, 11 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శులుగా కొండమల్లేపల్లి, డిండి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొండమల్లేపల్లి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సిఎం రేవంత్ రెడ్డి వీరాభిమాని మేకల రాజేందర్ రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డిసిసి ప్రధాన కార్యదర్శిగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ఉట్కూరి వేమన్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ మా మీద నమ్మకంతో డిసిసి ప్రధాన కార్యదర్శులుగా ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కట్టుబడి ఉంటామన్నారు. ప్రజాప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని వారు అన్నారు. డిసిసి ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ఉట్కూరి వేమన్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు మిత్రపక్ష పార్టీల నాయకులు తదితరులు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## నిరుద్యోగి హోటల్‌ను ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే



**చింతపల్లి, జూలై 11 (జనంసాక్షి)** ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.. చింతపల్లి మండలం పోలేపల్లి గేట్ వద్ద ఏర్పాటు చేసిన నిరుద్యోగి హోటల్ ను మునుగోడు ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వశక్తితో ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారమే భవిష్యత్తులో పెద్ద సంస్థగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు.నిరుద్యోగ యువకుడు ధైర్యంగా హోటల్‌ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు..హోటల్ నిర్వాహకుడికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమాన్యులు సిరస వాడ శివకుమార్, శివ, శ్రీశైలం ,బోస్ యాదవ్, స్థానిక ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను కబడ్డీ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి

### కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, కే రామ్ రెడ్డి




**తుంగతుర్తి జులై 11 (జనంసాక్షి)** విద్యార్థులను కబడ్డీ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క క్రీడాకారుడు కృషి చేయాలని మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ కంభం రామ్ రెడ్డి అన్నారు, శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో కబడ్డీ అసోసియేషన్ ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు, తెలంగాణ రాష్ట్రంలోనే విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు, ప్రతిభ ఉన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ అండగా ఉంటుందని అన్నారు, అనంతరం నూతన మండల మోడ్రన్ కబడ్డీ కమిటీని అనుకున్నారు, అధ్యక్షులుగా చింతకుంట్ల అంబేద్కర్, ప్రధాన కార్యదర్శిగా చిట్టి పాక మహేష్, కోశాధికారిగా కొండగడుపుల వెంకటేశు ల ను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు కె.ఎస్.ఎన్ రాజ్ , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పటేల్ నరసింహారెడ్డి , రామసాని రమేష్ , సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మోర్తాల నాగిరెడ్డి , సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాదం శెట్టి వీరన్న, రిటైర్డ్ పి డి సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు హనుమంతరావు, సినీ క్రీడాకారుడు రైతు సేవ సహకార సంఘం చైర్మన్ గుడిపాటి సైదులు, తడకమళ్ళ రవికుమార్ , జలంధర్, పరమేష్ , సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం 6 ప్రకారం కనీస వేతనాలను చెల్లించాలి



బీబీనగర్ (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను పెంచుతూ తెచ్చిన జీవో నెం. 6 ప్రకారం 14 వేల రూపాయలకు తగ్గకుండా షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి యాజమాన్యాలను డిమాండ్ చేశారు. శనివారం బీబీనగర్ పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు పెంచిన కనీస వేతనాలను అమలు చేసేందుకు కార్మికులకు, యాజమాన్యాలకు తెలిపే విధంగా సిఐటియు ముద్రించిన కరపత్రాలను కార్మికులకు పంచారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు హడావిడిగా వేతన సవరణ చేస్తూ అశాస్త్రీయంగా పెంపుదల చేసిందని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి నాలుగు కేటగిరీలుగా ఉన్న కార్మికులకు ఒకే రకమైన వీడిఏ వర్తింప చేయడం వల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం వాటిల్లనున్నదని అన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, 8 గంటల పని, ఓటీ, వారాంతపు సెలవులు, ఎర్నెడ్ లీవ్స్, క్యాజువల్ లీవ్స్, గ్రాడ్యుటీ ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని యాజమాన్యాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బండారు శ్రవణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సార్ ప్రక్రియను వేగవంతం చేయాలి.. తహసిల్దార్ పద్మ



**కనగల్లు, జూలై 11 (జనంసాక్షి)** సమగ్ర ఓటర్ జాబితా ప్రక్రియను వేగవంతం చేయాలని క్లస్టర్ అధికారులను, బిఎల్ఓ లను తహసిల్దార్ పద్మ కోరారు. శనివారం మండలంలోని జియడవెల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న సర్ ఓటర్ జాబితా పక్రియను పరిశీలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిర్దేశిత గడువులోగా ఓటర్ జాబితా ను పూర్తి చేయాలని తెలిపారు. ఓటర్ నింపిన ఫారాల సేకరణ, డిజి టైలేషన్ , త్వరితగతిన పూర్తి చేయాలని బి ఎల్ ఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పర్సనబోయిన వెంకటేశం, బి ఎల్ వోలు జంగాల సురేష్, కానుగు సంధ్య, గడ్డం పద్మ పాల్గొన్నారు.

## డిసిసి ఉపాధ్యక్షులుగా ఆలంపల్లి నరసింహ నియామకం



**కొండమల్లేపల్లి, జులై 11 (జనంసాక్షి):** ప్రజలందరూ ఆత్మీయంగా అభిమానించే ప్రజా నాయకుడు, సౌమ్యుడు, గొప్ప మానవతావాది, ఉన్నత విద్యావంతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రజలందరికీ సుపరిచితులు నాటి నేటి తరాలకు గొప్ప ఆదర్శవంతులు సర్పంచుగా, జడ్పిటిసిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మున్సిపల్ చైర్మన్ గా ప్రజలందరికీ తన విశిష్ట సేవలు అందించిన ప్రజానేత ఆలంపల్లి నరసింహ సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. నల్గొండ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులుగా ఆయనను నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం పట్ల దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆలంపల్లి నరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నల్గొండ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి, శాసనమండలి చైర్మన్ పెద్దలు గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జనారెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మా ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే బాలు నాయక్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తానని వారు స్పష్టం చేశారు. సౌమ్యులు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ప్రజా నేత ఆలంపల్లి నరసింహకు జిల్లా స్థాయి పదవి దక్కడంపై కుటుంబ సభ్యులు ఆత్మీయులు బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలా షులు అఖిలపక్ష నాయకులు వారికి శు భాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# ఈనెల 13న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెం రాక..

## లక్ష్మీదేవిపల్లి లోని బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి..



**లక్ష్మీదేవి పల్లి జనం సాక్షి**

తాడిచర్ల బొగ్గు బ్లాకు-2 ను కేంద్ర ప్రభుత్వం ఎటువంటి ఆక్షన్, టెండర్ లేకుండా సింగరేణికి కేటాయించిందన్నారు ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2015 తర్వాత బొగ్గు బ్లాక్ లను టెండర్ల ద్వారా కేటాయించాలన్న విధానాన్ని సడలిస్తూ సింగరేణిని కాపాడాలని, తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ముద్దుబిడ్డ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు.ఈ నిర్ణయం ద్వారా 42వేల మంది సింగరేణి కార్మికులు, 30వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు పునాది, ఉద్యోగ భద్రత భరోసా ఉంటుందని, కొత్తగా మరో 1200 మందికి సింగరేణిలో ఉపాధి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. సింగరేణికి 65వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని, రాయల్టీ ద్వారా 15 వేల కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. ఏడాదికి 6 నుంచి 7 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గు ఉత్పత్తి 40 నుంచి 50 ఏళ్ల పాటు ఉంటుందన్నారు.ఇలాంటి నేపథ్యంలో సింగరేణి ఏరియాల్లోని కార్మికులు, స్థానిక ప్రజలతో పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకోవాలన్న ఉద్దేశంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కొత్తగూడెం ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈనెల 13 అనగా సోమవారం నాడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కొత్తగూడెం వస్తున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికులు ప్రజలు పార్టీ శ్రేణులతో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ నాయకులు పాల్గొంటారని. కొత్తగూడెం నుంచి సింగరేణి యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.




## కామ్రేడ్ పరకాల నాగన్నకు విప్లవ జోహార్లు

### న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో సంతాప సభలు

**చంద్రుగొండ, జూలై 11 (జనంసాక్షి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని వెంకటయ్యతండా, వంక నంబర్, కర్లలబోడు గ్రామాల్లో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పరకాల నాగన్నకు సంతాప సభలు నిర్వహించి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ మాట్లాడుతూ నాగన్న జీవితాంతం ప్రజా ఉద్యమాలు, విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. విప్లవ పాటల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. విప్లవ శక్తుల ఐక్యత ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందనే భావనతో నాగన్న చివరి వరకు ఉద్యమంలో కొనసాగారని పేర్కొన్నారు. నాగన్న ఆశయాలను ప్రజా కళాకారులు, ఉద్యమకారులు ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బానోతు బాలు, రాము, సేవియా, రాంబాబు, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండల బీఎస్పీ అధ్యక్షుడిగా నాగిళ్ల మారయ్య నియామకం



**నల్గొండ, జూలై 11(జనం సాక్షి)**

నల్గొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా సమీక్ష సమావేశం శనివారం జిల్లా అధ్యక్షుడు రవిశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోదపర్తి ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, రవీందర్ నాయక్, లింగంపల్లి యాదగిరి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, రానున్న కార్యాచరణపై నాయకులు సమీక్ష నిర్వహించారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షుడిగా నాగిళ్ల మారయ్యను నియమిస్తూ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఐతరాజు అభయందర్, బొట్ట శివ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. బహుజన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తూ, పార్టీ అభివృద్ధికి తనవంతు సేవలందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు..

**చుంచుపల్లి మండలం జూలై 11 (జనంసాక్షి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సినియర్ సివిల్ జడ్జి యం.రాజేందర్ ఆదేశాల మేరకు డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ చల్లగాలి సాహితి చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి హైస్కూల్ లో న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు చట్టలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ వల్ల సంభవించే అనార్థాలను పిల్లలకు తెలియచేశారు. మత్తు పదార్థాలకు పిల్లలను ఎలా బానిసలుగా చేస్తారు అనే విషయలు క్షుణ్ణంగా తెలియచేశారు. పోక్సో చట్టం 2012, బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల లెబర్ యక్ట్ ల గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్స్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం :అధ్యక్షుడిగా పున్న ధర్మేందర్

**చండూరు, జులై 11 (జనంసాక్షి)**

చండూరు చేనేత సహకార సంఘం పాలకవర్గ ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా పున్న ధర్మేందర్, ఉపాధ్యక్షుడిగా చేరుపల్లి కృష్ణ, కార్యదర్శిగా గంజి అశోక్, కోశాధికారిగా కోమటి ఓంకారం ఎన్నికయ్యారు. పాలకవర్గంలోని మిగిలిన ఐదుగురు సభ్యులతో కలిపి మొత్తం 9 మంది సభ్యులతో శనివారం ఎన్నికల అధికారి మహబూబ్ అలీ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం అభ్యున్నతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన పాలకవర్గం ప్రతిజ్ఞ చేసింది.ఈ కార్యక్రమంలో స్థానిక చేనేత నాయకులు, సహకార సంఘ సభ్యులు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొని నూతన పాలకవర్గానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.



○మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఆవిష్కరణ

○ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీతో పాటు పలువురు ప్రముఖులు హాజరు

○ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విగ్రహ స్థాపన కమిటీ పిలుపు

# చుంచుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

**చుంచుపల్లి, జూలై 11(జనంసాక్షి):**

చుంచుపల్లి మండలంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నందా తండా గ్రామపంచాయతీ లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని హౌసింగ్ బోర్డు అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 12వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తెలంగాణ కార్మిక, ఉపాధి కల్పన, పరిశ్రమలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శనివారం హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో కాలనీలో ప్రజల సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలనే సందేశాన్ని ఈ విగ్రహం సమాజానికి అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సంబశివరావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ పటేల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు, విద్యార్థులు, యువజన సంఘాలు, మహిళా సంఘాల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ అనంతరం సభ నిర్వహించనున్నట్లు, సభలో అంబేద్కర్ సేవలు, భారత రాజ్యాంగ విశిష్టత, సామాజిక సమానత్వం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి వంటి అంశాలపై అతిథులు ప్రసంగించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజల సహకారంతో కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.హౌసింగ్ బోర్డు గ్రామ ప్రజలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.విలేకరుల సమావేశంలో హౌసింగ్ బోర్డు అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షుడు తుంపూరి శివ, కార్యదర్శి తాండ్ర వెంకటేశ్వర్లు, సభ్యులు శనగ వెంకటేశ్వర్లు, గొనె




శ్రీకాంత్, గుర్రం లక్ష్మణ్, గడ్డం రగన్ బాబు, శనగ స్వామి తదితరులు పాల్గొని కార్యక్రమ వివరాలను వెల్లడించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక ప్రజలు, దాతలు, యువకులు, కమిటీ సభ్యులు అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారని వారు తెలిపారు.

## హాలియా 8వ వార్డ్‌లో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



హాలియా జూలై 11 జనంసాక్షి
హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్‌లో చెన్నోజు పారిజాతకు "ఇందిరమ్మ ఇల్లు" భూమిపూజ మరియు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, గౌరవ సలహాదారు మరియు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహియుద్దీన్, వార్డు ఆఫీసర్ చిలుముల వెంకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని పునాది చేశారు మరియు లబ్ధిదారుకు మంజూరు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వార్డు కౌన్సిలర్ మజహర్ మొహియుద్దీన్ అన్నారు, "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఈ సంక్షేమ పథకం ద్వారా అర్హత గల ప్రతి ఒక్కరికీ ఇంది రమ్మ ఇళ్లు అందిస్తున్నాం. నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది."? హాలియా మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ, "మన మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా ఏర్పరచేందుకు వివిధ మౌలిక సదుపాయాలు, నిర్మాణ పనులైన్ని శీఘ్రంగా అమలు చేస్తున్నాం" తెలిపారు. కార్యక్రమంలో ఆఅఅ సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, నియోజకవర్గ ఆ సెల్ అధ్యక్షుడు సపావత్ పాండునాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మటి వెంకట్ రెడ్డి, నియోజకవర్గ ఎపొఅ అధ్యక్షులు అన్వరుద్దీన్, వార్డు నాయకులు ముత్యాల జానయ్య, చీమట పుల్లయ్య, ముత్యాలరావు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పర్సనబోయిన రాజీవ్ నియామకం..



కనగల్లు, జులై 11 (జనం సాక్షి)
జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన పర్సనబోయిన రాజీవ్ ను ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ శనివారం ప్రకటించింది.. జిల్లా పార్టీ కార్యదర్శిగా బాబా సాహెబ్ గూడెం మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రమణారెడ్డిని నియమించారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, జిల్లా, మండల గ్రామ పార్టీల అధ్యక్షులకు, సర్పంచులకు, పార్టీ వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూ రీ-సర్వేతో 95 శాతం భూ సమస్యలకు పరిష్కారం: మంత్రి పొంగులేటి

పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ× తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ× రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ× ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ× తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో భూ రీ-సర్వే చేపట్టామని, నాలుగు యంత్రాలను సీఎస్ఆర్ నిధుల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలపై ప్రత్యేక సమన్వయంతో ముందుకు సాగుతున్నామని, భూ రీ-సర్వేపై ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సర్వే అనంతరం నోటీసులు జారీ చేస్తుండగా ఇప్పటివరకు కుటుంబ వివాదాలు మినహా పెద్దగా అభ్యంతరాలు రాలేదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ చట్టం.. రక్షణ కోసమా? స్వార్థ రాజకీయాల కోసమా?




ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం. అయితే మర్రిగూడ మండలంలో కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు వ్యక్తిగత కక్షలు, భూ వివాదాలు, రాజకీయ ప్రత్యర్థులపై ఒత్తిడి, సెటిల్మెంట్ల కోసం ఈ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా చిన్నచిన్న వివాదాలు, వ్యక్తిగత గొడవలు, భూమి తగాదాలు, రాజకీయ విభేదాలు వంటి అంశాల్లో కూడా అట్రాసిటీ కేసులు నమోదు చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. చట్టం పేరును చూపించి ప్రత్యర్థులను భయపెట్టడం, రాజీ పేరుతో ఒత్తిడి తేవడం వంటి చర్యలు పెరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ప్రతి కేసుకూ అట్రాసిటీ ఆయుధమా?**

కొన్ని సందర్భాల్లో సాధారణ వివాదాలను కూడా అట్రాసిటీ కేసులుగా మలచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. ఈ ధోరణి కొనసాగితే చట్టం అసలు ఉద్దేశ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**నిజమైన బాధితులకే ఇబ్బందులు**

అట్రాసిటీ చట్టం దుర్వినియోగమవుతోందనే ఆరోపణలు పెరిగితే, నిజంగా కుల వివక్ష, అవమానం లేదా దాడికి గురైన బాధితుల ఫిర్యాదులపైనా అనుమానాలు వ్యక్తమయ్యే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీని వల్ల నిజమైన బాధితులకు న్యాయం ఆలస్యం కావచ్చని వారు అంటున్నారు.

**దర్యాప్తు నిష్పాక్షికంగా ఉండాలి**

ప్రతి ఫిర్యాదును పోలీసులు చట్టప్రకారం నిష్పాక్షికంగా విచారించి, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా చర్యలు తీసుకోవాలని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. చట్టాన్ని దుర్వినియోగం చేసే వారిపైనా, అదే సమయంలో నిజమైన బాధితులకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత కూడా అధికారులపై ఉందని అభిప్రాయపడుతున్నారు.

**తప్పుడు ఫిర్యాదులపై చర్యలు అవసరం**

ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేసి, చట్టాన్ని వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించినట్లు విచారణలో తేలితే, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. అలా చేస్తే చట్టంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని వారు పేర్కొంటున్నారు.

**చట్టం గౌరవం - బాధితుల రక్షణ రెండూ సమానంగా ముఖ్యం**

అట్రాసిటీ చట్టం సామాజిక న్యాయానికి ఒక ముఖ్యమైన సాధనం. ఈ చట్టాన్ని బలహీనపరచడం ఎంత ప్రమాదకరమో, దానిని దుర్వినియోగం చేయడం కూడా అంతే హానికరం. అందువల్ల ప్రతి ఫిర్యాదును వాస్తవాల ఆధారంగా పరిశీలించి, నిర్దోషులను ఇబ్బంది పెట్టకుండా, నిజమైన బాధితులకు వేగంగా న్యాయం అందే విధంగా వ్యవస్థ పనిచేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఓటర్లకు మరింత గడువు ఇవ్వాలి: మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



భువనగిరి, జూలై 11 (జనంసాక్షి)
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు విధించిన గడువును వెంటనే పొడిగించాలని భువనగిర్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూలై 24 వరకు మాత్రమే ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు గడువు ఉండగా, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అయితే ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సర్వర్ సమస్యలు, సాంకేతిక ఆటంకాల కారణంగా డిజిటలైజేషన్ ఆశించిన స్థాయిలో జరగలేదని పేర్కొన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ఎన్నికల సంఘం గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం బీఎల్‌వో రాచమళ్ల సరోజన, షేక్ మజార్ (బబ్లూ), ఎండి బురానుద్దీన్, కో-ఆప్షన్ సభ్యుడు సుజాయత్ అలీ కౌసర్, బెండె లాల్‌రాజ్, తోట కార్తీక్, బత్తుల బాబు, ఎడబోయిన శ్రీనివాస్, ఎడబోయిన కిషన్ తదితరులతో కలిసి ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాలను నింపడంలో సహకరించి, ప్రతి అర్హ ఓటరు గడువులోపు నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు.

## పోలింగ్ బూత్ స్థాయి నుంచే బీజేపీని బలోపేతం చేయాలి

### యాదాద్రి-భువనగిరి జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర నేతల పిలుపు





భువనగిరి, జూలై 11 (జనంసాక్షి)
యాదాద్రి?భువనగిరి జిల్లాలోని నాగిరెడ్డిపల్లిలో జేజేఆర్ (ఏఏఫ్) ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా ముఖ్య నేతలు, వివిధ మోర్చాల ప్రతినిధులు హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ పై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసినప్పుడే బీజేపీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలంగాణలో బీజేపీని బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఉద్దేశం బోగస్, నకిలీ ఓట్లను తొలగించడమేనని పేర్కొన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.జిల్లా ఇన్‌చార్జి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. జిల్లాలో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి, రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ కర్నాటి ధనంజయతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాం

- ఇప్పటివరకు 11 వేల కోట్ల వరకు ఉచిత బస్ ప్రయాణాలు జరిగాయి
- ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలనేది ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని రాష్ట రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ లో 3.52 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న బస్సు స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 3.52 కోట్ల రూపాయలతో బస్సు స్టేషన్ నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, తెలంగాణ వ్యాప్తంగా 10,173 ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని, 35 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందించడం ద్వారా ఇప్పటివరకు 326 కోట్ల ప్రయాణాలు పూర్తయ్యాయని, మహిళలకు 11,400 కోట్ల రూపాయల మేర ప్రయోజనం చేకూర్చామని అన్నారు. మహిళా సంఘాలకు 600 బస్సులను అందించి ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అనంతరం ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్న బియ్యంతో పాటు, మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. హుజూర్‌నగర్ లో బస్టాండ్ నిర్మాణంతో ప్రయాణాలు మరింత సులభతరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత, అధికారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటల ప్రణాళికలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ లో సాధారణం కంటే తక్కువ వర్ష పాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ సీజనల్, పొడిగించిన కాల పరిమితి అంచనాలలో పేర్కొంది.సాగునీటి లభ్యత అనిశ్చితంగా ఉన్న చోట వరికి బదులుగా పప్పుధాన్యాలు, తక్కువ నీరు అవసరమయ్యే ఇతర పంటలు, కూరగాయల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ నెల 16 నుండి 30వ తేదీ మధ్య తగినంత వర్షపాతం నమోదైతే రైతులు ఎక్కువ కాలపరిమితి గల వరి రకాలను పూర్తిగా నివారించాలి. వీలైన చోట కందులు, బొబ్బర్లు, ఉలవలు పంటల వైపు మళ్లాలని సూచించారు.ఆగస్టు 15 వరకు వర్షాలు ఆలస్యమైతే ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా కందులు, బొబ్బర్లు, ఉలవలు, తగిన కూరగాయల పంటలను సాగు చేయాలన్నారు.ఆగస్టు 15, 2026 తర్వాత తగినంత వర్షపాతం నమోదైతే తక్కువ నీరు అవసరమయ్యే కందులు, బొబ్బర్లు, మినుములు, ఉలవలు, తగిన కూరగాయల పంటలకే పరిమితం చేయాలన్నారు.కచ్చితమైన సాగునీటి వసతి ఉన్న రైతులు, శాఖాపరమైన సిఫార్సుల ప్రకారం ప్రారంభ దశలో తగిన అంతరపంట లతో పాటు ఆయిల్ పామ్ సాగును కూడా చేపట్ట వచ్చున్నారు.రైతులు ప్రస్తుత వర్షపాత పరిస్థితి, రాబోయే వారాల్లో కురిసే వర్షాల అంచ నాలు, వారి ఆయకట్టు పరిధిలోని సాగునీటి లభ్యత, జలాశయాల నీటి నిల్వ స్థితి, వ్యవ సాయ, నీటి పారుదల, ఉద్యానవన శాఖలు జారీ చేసే సలహాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే సాగు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.నష్టాన్ని తగ్గించు కుని, స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తిని సాధించడానికి పంటల ఎంపిక ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఉండాలన్నారు.

## గ్రామీణ ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రవేట్ ఆసుపత్రులు సేవలందించాలి

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చింతపల్లి. జులై 11 (జనం సాక్షి)**
గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ ఆస్పత్రులు సేవలందిస్తూ ముందుకు వెళ్లాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్యామ్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద ప్రజలను, వృద్ధులను, దృష్టిలో పెట్టుకొని తగిన ఫీజుతో ఉత్తమమైన వైద్యం అందించాలని ఆస్పత్రి యాజమాన్యానికి సూచించారు. వైద్యులు ప్రాణ బిక్ష దాతలని, మానవులకు ప్రాణం పోసిన వాడు దైవం ఐతే ఆపద సమయంలో కాపాడే వాడే వైద్యుడు అని వారన్నారు. మానవసేవే మాధవ సేవగా భావిస్తూ వైద్యులు నిరుపేదలకు సేవలు అందించినప్పుడే ఆ వృత్తికి సార్ధకత సార్ధకత చేకూర్తుందన్నారు. సమాజంలో డబ్బు సంపాదించడం ముఖ్యం కాదు, నిరుపేద ప్రజలకు సేవలు అందించడంలోనే ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. ప్రజలు నమ్మకంతో వైద్యం దగ్గరికి వెళ్తే ఆ వ్యక్తి రోగం నయం చేసినప్పుడే ప్రజల గుండెల్లో ఆ డాక్టర్ ఎల్లవేళలా నిలుచుండిపోతాడన్నారు. వైద్యులు తన వృత్తి తో పాటు స్వచ్ఛందంగా ముందుకు వెళ్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ సేవలందించేందుకు కృషి చేయాలి అన్నారు. వైద్యులు సమాజంలో తమ వంతు బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లినట్లయితే సమాజంలో మరింత గుర్తింపు పొందుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, మర్రిగూడ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,వివిధ సంఘాల నాయకులు, శ్యామ్ హాస్పిటల్ యజమాని డాక్టర్ ఎం శ్యామ్ వారి కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ఇంటికి రాని బిఎల్వోలు , టెంట్లకే పరిమితం..

### సిపిఎం పట్టణ కార్యదర్శి నగేష్

**నేరేడుచర్ల (జనంసాక్షి ) :**
ఓటర్ జాబితా సవరణ సర్-2026 ప్రక్రియలో బిఎల్వో లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం నేరేడుచర్ల పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ ఆరోపించారు.ఈ సందర్భంగా జూన్ 25న ప్రారంభమైన సర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారం అందించాల్సి ఉండగా,బిఎల్ ఓలు అలా చేయడం లేదని అన్నారు.టెంట్లు వేసుకొని ఒక్కచోటే కూర్చొని, అక్కడికి వచ్చిన వారికి మాత్రమే ఫారాలు ఇస్తున్నారని విమర్శించారు.దీంతో తమ ఎన్యుమరేషన్ ఫారం ఏ బిఎల్ఓ వద్ద ఉందో తెలియక ప్రజలు ఒక్కొక్కరి దగ్గరికి వెతుక్కుంటూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జూన్ 25 నుంచి జూలై 25 వరకు ప్రతి ఇంటికి మూడు సార్లు వెళ్లాల్సి ఉండగా,15 రోజులు గడిచినా చాలా మంది ఇళ్లకు బిఎల్ఓ లు రాలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, బిఎల్ఓ లను ఇంటింటికి పంపి కొత్తగా జారీ చేసిన ఫారాలు నింపించి సేకరించాలని కోరారు. లేకుంటే పట్టణంలో చాలా మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని నగేష్ హెచ్చరించారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

### అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లక్ష్యం:కౌన్సిలర్ ఎం.డి. లయిక్ అహ్మద్

భువనగిరి, జూలై 11 (జనం సాక్షి)
అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లక్ష్యమని 30వ వార్డు కౌన్సిలర్ ఎం.డి. లయిక్ అహ్మద్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన మహమ్మద్ అహ్మద్ షరీఫ్‌కు రూ.29,500, మాటూరి రేణుకకు రూ.59,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కౌన్సిలర్ లయిక్ అహ్మద్, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి సంతోష్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా లయిక్ అహ్మద్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, పేదల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి అవసరాలను తెలుసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి సహాయం అందేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై నిరంతరం ఉద్యమిస్తాం

### పి ఆర్ టి యూ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి



**పెన్ పహాడ్, జూలై 11(జనంసాక్షి) :**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై నిరంతరం ఉద్యమం చేస్తామని పి ఆర్ టి యూ టి ఎస్ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి అన్నారు. పెన్‌పహాడ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సంధ్యాల వినోద్, ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాసులు నాయకత్వంలో శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి ఎంఈఓ, డిప్యూటీ డిఇఓ, డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. అలాగే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అందజేయడం, పెండింగ్ డీఏలను విడుదల చేయడం, పిఆర్సి అమలు చేయడం, ఇన్‌సర్వీస్ టెట్ నిర్వహించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు నెరవేరే వరకు సంఘం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు కందుకూరి శివశంకర్, మండల విద్యాధికారి నకరేకంటి రవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీకూరి అంజయ్య, యరంశెట్టి రవీందర్ బాబు, ఎంఎన్ఓ వస్రం నాయక్, ప్రధానోపాధ్యాయులు పూర్ణచారి, రెడ్యా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఆసియా జాబీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దండుగుల ఎల్లయ్య, నెమ్మని వెంకటేశ్వర్లు, మామిడి వెంకటయ్య, తన్నీరు ప్రమీల, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అల్లాడి సత్యనారాయణ, మండల అసోసియేట్ అధ్యక్షుడు బైరెడ్డి భద్రారెడ్డి, సంఘ మండల నాయకులు ధరవత్ హనుమంతు, బాల్తూ లక్ష్మీనారాయణ, శ్యామల నరేష్, నారాబోయిన లక్ష్మయ్య లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని సభ్యత్వాలు నమోదు చేశామని తెలిపారు.